ఈనాడు

శనివారం జూన్ 8, 2024

# అమెరికా ఫార్మా సంస్థతో వనితా మహావిద్యాలయ ఒప్పందం




వేదికపై అతిథులను సన్మానిస్తున్న నిర్వాహకులు

లాలాపేట, న్యూస్‌టుడే: నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహా విద్యాలయ రజతోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓయూ క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో మూడు రోజుల పాటు జరిగిన ఇండో యూఎస్ సమ్మిట్- 2024లో భాగంగా 'ఫార్మా ఎడ్యుకేషన్' సంబంధిత అంశాలపై కొనసాగిన సదస్సు శుక్రవారం ముగిసింది. సరోజినీ నాయుడు వనిత ఫార్మసీ మహావిద్యాలయ, ఐపీఏ తెలంగాణ రాష్ట్ర బ్రాంచ్ ఛైర్మన్ డా. బి. ప్రభాశంకర్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎస్‌కే మహమ్మద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం అమెరికాలోని సుధాకర్ పాల్ ఫార్మా సంస్థతో మహావిద్యాలయ ఎంఓయూ కుదుర్చుకుంది. సదస్సులో అమెరికాకు చెందిన ప్రముఖ వర్సిటీలతో పాటు దేశంలోని 46 ఫార్మసీ కళాశాలలకు చెందిన విద్యార్థులు, ప్రతినిధులు పాల్గొని పరిశోధన పత్రాలను, పోస్టర్‌లను సమర్పించారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వైస్ ఛైర్మన్ డా. ఏయూ శ్రీకాంత్, జేసీ సంధ్య దీపాల, డా. మన్సూర్ ఏ ఖాన్, డా. రాజేందర్, ప్రిన్సిపల్ ప్రొ. మమత, డైరెక్టర్ ప్రొ. శ్రీనివాస్, కార్యదర్శి బి. సాయినాథ్ దయాకర్ శాస్త్రి, కోశాధికారి జయరాజు తదితరులు పాల్గొన్నారు.